క్లుప్తంగా

రాగి శూలం వితరణ



కోటంక సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి రాగి శూలం అందజేస్తున్న దాతలు

గార్లదిన్నె: మండలంలోని కోటంక సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం అనంతపురానికి చెందిన దంపతులు కళ్యాణి, సుబ్రహ్మణ్యం రూ.2 లక్షల విలువ చేసే బంగారు తాపడం చేయించిన రాగి శూలం స్వామికి వితరణ చేశారు. ప్రధాన అర్చకుడు రామాచార్యులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, దాతలను ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

సీఎం జగన్‌ను ఆదరించండి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

పెద్దవడుగూరు: సంక్షేమ ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆదరించాలని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కుమారుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే పెద్దారెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు గూడూరు సూర్యనారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పాశం రంగస్వామి, జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు చితంబరరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఎద్దుల శరభారెడ్డి, జిల్లా కార్యదర్శి శేషారెడ్డి, అనంతపురం పార్లమెంట్ విభాగం ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, చిన్నవడుగూరు ఉమామహేశ్వరరెడ్డి, మధు, తాడిపత్రి మార్కెట్‌యార్డు చైర్మన్ హరినాథరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, యువజన విభాగం మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, బీసీ విభాగం నాయకుడు వెంకటస్వామిగౌడ్, ప్రకాష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వీరారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

జగన్ సీఎం కావాలని పూజలు



పెద్దమ్మ తల్లి ఆలయంలో పూజలు చేస్తున్న కేతిరెడ్డి రమాదేవి

యాడికి: మళ్లీ జగనన్నే సీఎంగా కావాలని మండల కేంద్రంలోని చెన్నకేశవ స్వామి, పెద్దమ్మతల్లి ఆలయాల్లో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సతీమణి రమాదేవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఎంపీగా శంకర్ నారాయణ, ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలుపొందాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలా రమేష్‌బాబు, బోగాతి బ్రహ్మానందరెడ్డి, పెద్దపేట లక్ష్మీదేవి, శివప్రసాద్, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

'చంద్రబాబు మాటలకు మోసపోవద్దు'

బుక్కరాయసముద్రం: చంద్రబాబు మరోసారి నమ్మించి మోసం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని, ప్రజలెవ్వరూ నమ్మొద్దని జెడ్పీటీసీ భాస్కర్ కోరా రు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ని చంద్రబాబు ఒంటరిగా ఎదుర్కోలేక బీజేపీ, జనసేనతో జట్టు కలసి ఎన్నికల కోసం వస్తున్నారన్నారు. ఉమ్మడి మేనిఫెస్టో అంటూ అపద్దాల హామీలతో చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలు చేస్తున్నారన్నారు. గత ఎన్నికలలో 600 హామీలను ఏమి చేశారో రాష్ట్ర ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

శాంతియుతంగా జీవించాలి



పెద్దవడుగూరులో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న తాడిపత్రి డీఎస్పీ సీఎం గంగయ్య

పెద్దవడుగూరు/పెద్దపప్పూరు/యల్లనూరు/యాడికి : ప్రజలందరూ శాంతియుతంగా జీవించాలని తాడిపత్రి డీఎస్పీ గంగయ్య సూచించారు. మంగళవారం పెద్దవడుగూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో యాడికి రూరల్ సర్కిల్ సీఐ రోషన్, ఎస్‌ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు. అలాగే పెద్దపప్పూరులో ఎస్‌ఐ శరత్‌చంద్ర రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. యల్లనూరు మండలంలోని మేడికుర్తి గ్రామంలో రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్‌కు ఎస్‌ఐ గిరిబాబు కౌన్సెలింగ్ ఇచ్చారు. అదేవిధంగా యాడికి మండల కేంద్రంతో పాటు కమలపాడు, చింతలాయపల్లె, బోయరెడ్డిపల్లె, నిట్టూరు గ్రామాల్లో సీఐ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసులు బలగాలు కవాతు నిర్వహించాయి.

పుణ్యక్షేత్రాల కొలువు

- నాటి విజయనగర సామ్రాజ్యంలో అంతర్భాగం
- అప్పటి తాటిపల్లి, తాటిపర్తిలే నేటి తాడిపత్రి
- గాంధీజీ ప్రసంగించిన ప్రదేశం గాంధీకట్టగా ప్రసిద్ధి

పరిశ్రమలకు నెలవు

తాడిపత్రి: పూర్వం విజయనగర సామ్రాజ్యంలో అంతర్భాగం. ఆదిలో తాటిపల్లిగా.. అనంతరం.. తాటిపర్తిగా ఆపై తాడిపత్రిగా నామరూపాన్ని పొంది, ప్రస్తుతానికి అదే పేరును కొనసాగించుకుంటూ వస్తున్న తాడిపత్రి నాటి వేదకాలంలో భాస్కర క్షేత్రంగానూ విరాజిల్లింది. అయితే ఈ ప్రాంతంలో ఎక్కువగా తాటి చెట్లు ఉన్నందున తాటిపల్లి పేరు వచ్చిందని, మరో వైపు తాటకి అనే రాక్షసిని శ్రీరాముడు సంహరించినందున కూడా తాటిపల్లి పేరు ఏర్పడిందని కూడా చెబుతారు. క్రీ. శ. 1460 –1525 మధ్య కాలంలో తాడిపత్రిలో బుగ్గ రామలింగేశ్వరాలయం, చింతల వెంకటరమణస్వామి ఆలయాలు నిర్మించారు.

ఉప్పు సత్యాగ్రహ సమయంలో గాంధీజీ తాడిపత్రికి రైలులో వచ్చారు. చింతల వెంకటరమణస్వామి ఆలయం సమీపంలో ఉన్న ఓ మైదాన ప్రాంతంలో ఆయన ప్రసంగించారు. దీంతో గుర్తుగా నిర్మించిన ఒక కట్ట.. నేటికీ గాంధీ కట్టగా పిలుస్తున్నారు.

ఆధ్యాత్మికతకు నెలవు

ఇక్కడి చారిత్రాత్మక ఆలయాలైన బుగ్గ రామలింగేశ్వరస్వామి, చింతల వెంకటరమణ స్వామి ఆలయాలు ఆధ్యాత్మికంగా ఎంతో ప్రసిద్ధిగాంచాయి. అలాగే తాడిపత్రి మండలంలోని ఆలూరు కోన రంగనాథస్వామి ఆలయం, తలారిచెరువు సమీపంలోని హజీవలి దర్గాలు రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలుగా బాసిల్లుతున్నాయి. పెద్దపప్పూరు మండంలోని పెన్నా నది పక్కనే ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన అశ్వత్థ నారాయణ స్వామి ఆలయాలు తాడిపత్రి నియోజకవర్గానికి ఆధ్యాత్మికతను సంతరిస్తున్నాయి.

తాడిపత్రి నియోజకవర్గ స్వరూపం ఇలా...

1920 దశకంలో తాడిపత్రి మున్సిపాలిటీ ఏర్పాటు కాగా, 1952 దశకంలో తాడిపత్రి నాలుగు మండలాలతో కలసి శాసనసభ నియోజకవర్గంగా ఏర్పాటైంది. అందులో తాడిపత్రి అర్బన్‌తో పాటు తాడిపత్రి రూరల్, పెద్దపప్పూరు, యాడికి, పెద్దవడుగూరు మండలాలతో తాడిపత్రి నియోజకవర్గం ఏర్పడింది. తాడిపత్రి అంటేనే రాష్ట్ర స్థాయిలో ఓ ప్రత్యేక గుర్తింపు పొందిన నియోజకవర్గం...అటు ఫ్యాక్షన్ లోనూ.. ఇటు పారిశ్రామికంగానూ మరో వైపు ఆధ్యాత్మికంగానూ వాటికదే ప్రత్యేకతను చాటుకుని సంచలనాలకు మారుపేరుగా నిలిచింది. జిల్లాలోని నాలుగు సిమెంటు పరిశ్రమలూ ఈ నియోజకవర్గంలోనే ఉన్నాయి. తాడిపత్రి మండలంలోని భోగసముద్రం సమీపంలో అల్ట్రాటెక్ సిమెంట్స్, తలారిచెరువు సమీపంలో



అల్ట్రాటెక్ సిమెంటు కర్మాగారం. (ఇన్‌సెట్‌లో) బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయం

పెన్నా సిమెంట్స్ పరిశ్రమ, యాడికి మండలంలోని బోయరెడ్డిపల్లి సమీపంలో పెన్నా సిమెంట్ కర్మాగారం, గుడిపాడు వద్ద సాగర్ సిమెంట్స్ పరిశ్రమలున్నాయి. అదే విధంగా యాడికి మండలంలో సౌరశక్తి ప్లాంటు, తాడిపత్రి మండలంలో అర్జాస్ స్టీల్‌ప్లాంట్, తలారి చెరువులో సోలార్‌ప్లాంట్ ఇలా భారీ పరిశ్రమలకు నెలవుగా తాడిపత్రి నియోజకవర్గం పేరుగాంచింది.

గ్రానైట్, నల్ల బండల పరిశ్రమలకు కేరాఫ్...

రాయలసీమలో గ్రానైట్, నల్లబండల పాలిష్ పరిశ్రమలకు కేరాఫ్‌గా తాడిపత్రి నిలిచింది. ఇక్కడి నుంచి గ్రానైట్ బండలు ఒకప్పుడు 15 దేశాలకు రవాణా చేసే వారు. తాడిపత్రి ప్రాంతంలో సుమారు 450 గ్రానైట్ పరిశ్రమలు ఉన్నాయి. వీటిని నమ్ముకుని ప్రత్యక్షంగా 20 వేల మంది, పరోక్షంగా 15 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు..

రెండు సామాజిక వర్గాలదే ఆధిపత్యం

తాడిపత్రి నియోజకవర్గం ఏర్పడిన 1952 నుంచి 2019 వరకూ జరిగిన 15 శాసనసభ ఎన్నికల్లో పాలకులు రెండు సామాజిక వర్గాలకు చెందిన వారే ఆధిపత్యం సాధిస్తున్నారు. ఇప్పటి వరకూ నియోజకవర్గానికి 15 మంది ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించారు. వీరిలో చల్లా సుబ్బరాయుడు కమ్మ సామాజిక వర్గానికి చెందినవారు కాగా...కులశేఖర్‌రెడ్డి, దిద్దేకుంట వెంకటరెడ్డి, జేసీ దివాకర్‌రెడ్డి, జేసీ ప్రభాకర్‌రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి.. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు.

ప్రస్తుతం తాడిపత్రిలో బరిలో వీరే..



వైఎస్సార్‌సీపీ తాడిపత్రి ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దారెడ్డి

2024 మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తాడిపత్రి నియోజకవర్గం అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా మొత్తం 18 మంది బరిలో ఉన్నారు. ప్రధాన పార్టీలైన వైఎస్సార్‌సీపీ నుంచి కేతిరెడ్డి పెద్దారెడ్డి, టీడీపీ నుంచి జేసీ అస్మిత్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి గుజ్జల నాగిరెడ్డి పోటీలో ఉన్నారు. అలాగే బీఎస్పీ- జి. నాగ సుబ్బరాయుడు , భారత చైతన్య యువజన పార్టీ- బి. ధాకరాజు, ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి-డా. నల్లాని రమేష్ నాయుడు, జై భారత్ నేషనల్ పార్టీ-పి. నీలకంఠ ఆచారి, సమాజ్‌వాదీ పార్టీ-ఎ.డి. మహబూబ్‌బాషా, జాతీయ చేతి వృత్తుల ఐక్య వేదిక-ఎన్. రుషింగప్ప, జై భీంరావ్ భారత్ పార్టీ- వై. వీర నాగరాజు, రాష్ట్రీయ సమాజ్ దళ్-ఎస్. సాయిరాం రెడ్డి, స్వతంత్ర అభ్యర్థులుగా ఏ. నాగరాజు, ఎస్. కంబగిరి రాముడు, ఆర్. చంద్ర ఓబుల్‌రెడ్డి ,ఎల్. పెద్దిరెడ్డి,సి. రామబయప రెడ్డి, ఆర్. రాంమోహన్, పి. సోమశేఖర్ నాయుడు బరిలో ఉన్నారు.

ఓటర్ల వివరాలు

తాడిపత్రి నియోజకవర్గం	పురుషులు:	మహిళలు:
ప్రస్తుత జనాభా 3,38,995	1,71,394	1,66,592



మొత్తం ఓటర్లు	పురుషులు:	మహిళలు:	ఇతరులు:
2,48,880	1,23,496	1,25,358	26

నియోజకవర్గ సమాచారం

మొత్తం వార్డు, గ్రామ సచివాలయాలు – 88
మొత్తం ఆర్బీకేలు – 43
విలేజ్ హెల్త్ క్లినిక్‌లు – 45

నియోజకవర్గంలో సంక్షేమ పథకాల లబ్ధి ఇలా..

సంక్షేమ పథకాలు	లబ్ధిదారుల సంఖ్య	లబ్ధి (రూ.కోట్లలో)
వైఎస్సార్ పెన్షన్ కానుక	40,814	536.26
వైఎస్సార్ రైతు భరోసా	1,61,265	212.08
జగనన్న అమ్మ ఒడి	28,863	79.57
వైఎస్సార్ ఉచిత పంటల భీమా	42,646	181.507
వైఎస్సార్ ఆసరా	27,447	111.62
వైఎస్సార్ చేయూత	30,291	118.65
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	48,961	82.06
విద్యా దీవెన	29,915	71.80
జగనన్న విద్యా కానుక	1,21,733	22.53
సున్నా వడ్డీ పంట రుణాలు	32,479	7.002
జగనన్న వసతి దీవెన	29,602	27.54
వైఎస్సార్ నేతన్న నేస్తం	22,259	53.42
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	8,973	13.46
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	25,188	23.59
వైఎస్సార్ భీమా	886	15.21
జగనన్న తోడు	7,411	8.65
వైఎస్సార్ వాహన మిత్ర	5,949	5.949
జగనన్న చేదోడు	8,263	8.26
వైఎస్సార్ కాపు నేస్తం	3,134	4.70
వైఎస్సార్ లా నేస్తం	12	0.072
అర్చకులతో పాటు ధూపదీప, నైవేద్యాలకు	372	2.89
ఇమాం, మౌజాన్‌ల సంక్షేమం కోసం	185	2.39
వైఎస్సార్ సున్నా వడ్డీ (ఎస్‌హెచ్‌జీ-అర్బన్)	50,993	7.60
వైఎస్సార్ సున్నా వడ్డీ (ఎస్‌హెచ్‌జీ-రూరల్)	3,700	23.67
జీవనోపాధి నిమిత్తం (ఎస్‌హెచ్‌జీ)	3,251	556.59
పొదుపు సంఘాల మహిళలకు రుణాలు	33,900	227.27
మొత్తం	7,68,492	2413.106

ఇప్పటి వరకూ తాడిపత్రి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన శాసనసభ్యులు ..

సంవత్సరం	గెలిచిన అభ్యర్థి	పార్టీ	మెజార్టీ
1952	చల్లా సుబ్బరాయుడు	కేఎంపీసీ	1,421
1957	చల్లా సుబ్బరాయుడు	కాంగ్రెస్	6,331
1962	కులశేఖర్‌రెడ్డి	స్వతంత్ర	5,709
1967	చల్లా సుబ్బరాయుడు	కాంగ్రెస్	3,773
1972	చల్లా సుబ్బరాయుడు	కాంగ్రెస్	7,911
1978	దిద్దేకుంట వెంకటరెడ్డి	కాంగ్రెస్	5,513
1983	ఎం.కేశవరెడ్డి	టీడీపీ	11,122
1985	జేసీ దివాకర్‌రెడ్డి	కాంగ్రెస్	11,484
1989	జేసీ దివాకర్‌రెడ్డి	కాంగ్రెస్	1,219
1994	జేసీ దివాకర్‌రెడ్డి	కాంగ్రెస్	23,227
1999	జేసీ దివాకర్‌రెడ్డి	కాంగ్రెస్	4,043
2004	జేసీ దివాకర్‌రెడ్డి	కాంగ్రెస్	7,877
2009	జేసీ దివాకర్‌రెడ్డి	కాంగ్రెస్	6,955
2014	జేసీ ప్రభాకర్‌రెడ్డి	టీడీపీ	21,772
2019	కేతిరెడ్డి పెద్దారెడ్డి	వైఎస్సార్‌సీపీ	7,511

ప్రజల సమగ్రాభివృద్ధికి మేనిఫెస్టో భరోసా



మర్తాడులో ప్రచారం చేస్తున్న ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు. చిత్రంలో పైలా నరసింహయ్య, పామిడి వీరాంజనేయులు



మర్తాడులో నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

- ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

గార్లదిన్నె: 2024 వైస్సార్‌సీపీ మేనిఫెస్టో ప్రజలందరి సమగ్రాభివృద్ధికి భరోసాగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రూపొందించారని అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు అన్నారు. మంగళవారం మండంలోని మర్తాడులో వైఎస్సార్‌పీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమానికి అభ్యర్థులతో పాటు పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా మర్తాడు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు బాణసంచా కాల్చుతూ, గజమాలతో స్వాగ తం పలికారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వారు మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై చెప్పారంటే.. చేస్తారంతే అనే నమ్మకం ప్రజల్లో కలిగింద న్నారు. ప్రస్తుతం 2024 ఎన్నికల్లో కూడా చేయకలిగిన హామీలను మాత్రమే మేనిఫెస్టోలో పొందుపరిచారన్నారు. చంద్రబాబు సీఎం పదవి కోసం అడ్డగోలుగా హామీలిచ్చి ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమయ్యారన్నారు. సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపిస్తే సంక్షేమ పథకాలు మళ్లీ ప్రజల ఇంటికే వస్తాయన్నారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహమ్మద్, రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న, పార్టీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, ఎంపీపీ వెంకటనారాయణ, ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరాంజనేయులు, అనంతపురం మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి, పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్ పరంధామ, జంబులదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, నాయకులు తాతిరెడ్డి, ఓబులపతి, గోపాల్ రెడ్డి,రాజేష్,యుగంధర్‌రెడ్డి, సుబ్బర, లలిత, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ రాజశేఖర్‌రెడ్డి, నాగేంద్ర పాల్గొన్నారు.

తాడిపత్రిలో వైఎస్సార్‌సీపీదే విజయం



ఎమ్మెల్యే పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్: తాడిపత్రికి ఎవరి వల్ల దిష్టి తగిలి తల్లడిల్లుతున్నారో.. ఎన్నికల్లో ప్రజలే నిర్ణయిస్తారని ఎమ్మెల్యే పెద్దారెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తాడిపత్రి ప్రజలు జేసీ కుటుంబాన్ని ఓడించేందుకు ఎప్పుడెప్పుడా అని పోలింగ్ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. జేసీ బండారం జూన్ 4న బయటపడుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతో ప్రజలు అభివృద్ధి చెందడమేకాక తాడిపత్రిలో ఐదేళ్ల కాలంలో ఎమ్మెల్యేగా తాను కల్పించిన శాంతియుత వాతావరణానికి అలవాటు పడ్డా ప్రజలు వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపిస్తారన్నారు. తాడిపత్రి ప్రజలు 40 ఏళ్లుగా జేసీ ప్రభాకర్‌రెడ్డి పాలనలో భయభ్రాంతులకు గురువుతూ అల్లాడుతున్నారన్నారు. 2019 ఎన్నికల్లో బుద్ధి చెప్పడం వల్ల మారానని చెప్పుకోవడంతో జాలిపడిన ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో అవకాశమిస్తే.. మారలేదని మళ్లీ నిరూపించుకున్నాడన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో మరోసారి ప్రజలను మోసం చేసేందుకు మొసలి కన్నీళ్లు కారుస్తున్నాడన్నారు.. బూటకపు హామీలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్న విషయాన్ని గ్రహించాలని హితవు పలికారు. జేసీ దిష్టి తగిలి అభివృద్ధి పథంలో నడిచిన మున్సిపాలిటీ ఆర్థికంగా దివాళా తీసిందన్నారు. అభివృద్ధి పనులు చేయాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువస్తే.. వాటికి సైంధవుడిగా అడ్డుకున్నాడన్నారు. జేసీ దిష్టి తగిలి వేలాది మందికి ఉపాధి కల్పించిన గ్రానైట్, కడప స్లాబ్ యునిట్లు మూతపడుతూ వాటిని నమ్ముకున్న వారు బజారున పడ్డారన్నారు. జేసీ అంటేనే తాడిపత్రి ప్రాంతంలోని వ్యాపారులు, చిరువ్యాపారులు హడలిపోతున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాలైతే భయంతో వణికిపోతున్నాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న నవరత్నాల పథకాలు ఉపాధి కోల్పోయిన వారి పాలిట వరంగా మారాయన్నారు.

అధికారం కోసం చంద్రబాబు బరితెగించారు

అధికారం కోసం మోసపూరిత హామీలను మేనిఫెస్టోలో పెట్టి ప్రజలను వంచించడానికి చంద్రబాబు బరితెగించారని ఎమ్మెల్యే పెద్దారెడ్డి మండిపడ్డారు. కూటమి మేనిఫెస్టోపై ఆయన స్పందిస్తూ అమలు కానీ హామీలను మేనిఫెస్టోలో చేర్చి ప్రజలను మోసం చేస్తున్నాడన్నారు. కూటమి మేనిఫెస్టోకు ప్రధాని మోదీ ఆమోదం లేదనడానికి.. అందులో ఆయన ఫోటో లేక పోవడమేనన్నారు. చివరికు మేనిఫెస్టో ప్రతిని కూడా బీజేపీ ఇన్‌చార్జ్ సిద్ధార్థ నాథ్ తీసుకోలేదంటే కూటమికి బీజేపీ దూరంగా ఉన్నట్టు అర్థమవుతోందన్నారు.

కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించండి



ఓటు అడుగుతున్న హర్షవర్ధన్‌రెడ్డి



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కోడలు మౌన అమృతారెడ్డి

తాడిపత్రిరూరల్: పట్టణంలోని జయనగర్ కాలనీలో మంగళవారం ఎమ్మెల్యే సతీమణి రమాదేవి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే పెద్దారెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. నవరత్నాల పథకాల వల్ల ప్రజల సంక్షేమం మెరుగుపడిందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. టీడీపీ నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. తాడిపత్రిలో శాంతి భద్రతలు అదుపులో ఉండాలన్నా, అభివద్ధి జరగాలన్న ఎమ్మెల్యే పెద్దారెడ్డితో సాధ్యమని తెలిపారు. అలాగే పట్టణంలోని శ్రీనివాసపురంలో హర్షవర్ధన్‌రెడ్డి పర్యటించారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరారు. పట్టణంలోని గాంధీనగర్‌లో ఎమ్మెల్యే కోడలు మౌన అమృతారెడ్డి, పట్టణంలోని పాతకోటలో ఎమ్మెల్యే తనయుడు సాయిప్రతాప్‌రెడ్డి ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే పెద్దారెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు.

10వ వార్డులో మైనార్టీల ప్రచారం

తాడిపత్రిరూరల్: పట్టణంలోని 10వ వార్డులో మంగళవారం మైనార్టీలు ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే పెద్దారెడ్డిని గెలిపించాలని కోరారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. టీడీపీ నాయకుల మోసపూరిత హామీలను నమ్మొద్దన్నారు. ప్రచారంలో మైనార్టీ నాయకులు జాకీర్, అయూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విస్తృత ప్రచారం

పెద్దపప్పూరు: ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీగా శంకరనారాయణ, ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తాడిపత్రిలోని సీవీ రామన్ విద్యాసంస్థల చైర్మన్ బిందెల భాస్కర్‌రెడ్డి కోరారు.మంగళవారం ఆయన మండలకేంద్రంలోని రామకోటి కాలనీలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో నాయకులు శివారెడ్డి, అమర్ నాథ రెడ్డి, రాజారెడ్డి, టి.లక్ష్మీనారాయణ, రాంప్రసాద్, పుట్లూరు లక్ష్మీనారాయణ, రాజు, మదన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే ముచ్చుకోటలో పార్టీ మండల కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

యాడికి: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ తాడిపత్రి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డిని ఆశీర్వదించాలని సచివాలయాల మండల కన్వీనర్ శివప్రసాద్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని చెన్నకేశవ స్వామి దేవాలయం సమీపంలో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు, ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టో గురించి వివరించారు. కార్యక్రమంలో పెద్దపేట లక్ష్మీదేవి, రామాంజనేయులు రెడ్డి, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రాయలచెరువు గ్రామంలో చందనగేట్, ఉన్నత పాఠశాల సమీప కాలనీలో వైఎస్సార్‌సీపీ నాయకులు తలారి నాగేష్, రవికాంత్, జిలాన్, వెంకటనారాయణ రెడి, నాగేంద్రగౌడ్, లక్ష్మీనారాయణ, హనుమంత రెడ్డి తదితరులు ప్రచారం చేశారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

పెద్దవడుగూరు: మండలంలోని గోపురాజుపల్లి, మొళకతాళ్ల, చిత్రచేడు, రాంపురం, రామరాజుపల్లి, చిట్టూరు, గంజిగుంటపల్లి, నాగలాపురం, కొట్టాలపల్లి, వీరన్నపల్లి, కొండూరు గ్రామాల్లో తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి బుధవారం ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల నాయకులు మంగళవారం తెలిపారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు హాజరు కావాలన్నారు.

నేడు 'మన ఊరికి మన వీరా'

యల్లనూరు: మండలంలోని మన ఊరికి మన వీరా కార్యక్రమంలో భాగంగా శింగవరం, గొడ్డుమర్రి, కొత్తపల్లి, బుక్కాపురం, తిమ్మంపల్లి, చింతకాయమంద, కొడవండ్లపల్లి , ఆరవేడు గ్రామాల్లో బుధవారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు ప్రచారం కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు ఈశ్వరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు భోగతి ప్రతాప్‌రెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు పురుషోత్తంనాయుడు మంగళవారం తెలిపారు. పార్టీశ్రేణులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

వృద్ధురాలి ఆత్మహత్య

తాడిపత్రి: వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. పోలసుల వివరాల మేరకు.. పట్టణంలోని జయనగర్ కాలనీకి చెందిన కుళ్లాయమ్మ (67) భర్త లింగన్న నాలుగు నెలల క్రితం మృతిచెందాడు. జీవితంపై విరక్తి చెందిన ఆమె గత నెల 26న ఇంటి నుంచి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఈనెల 29న ఫిర్యాదు చేసారు. మంగళవారం రూరల్ పరిధిలోని యల్లనూర్ రోడ్డు రైల్వే లెవెల్ క్రాసింగ్ సమీపంలోని ముళ్లపొదల్లో మృతదేహాన్ని గుర్తించారు. మృతదేహం పక్కనే పురుగుల మందు డబ్బా ఉండటంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

పేరంతో ఎమ్మెల్యే పెద్దారెడ్డి చర్చలు సఫలం



పేరం నాగిరెడ్డితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్: మున్సిపల్ మాజీ చైర్మన్ పేరం నాగిరెడ్డితో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి జరిపిన చర్చలు కొలిక్కి వచ్చాయి. పేరం నివాసానికి మంగళవారం ఎమ్మెల్యే వెళ్లారు. పేరంతో పాటు ఆయన కొడుకు గోకుల్‌నాథరెడ్డి, బంధువులతో జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ప్రచారంలో పాల్గొనేందుకు పేరం తనయుడు ముందుకొచ్చారు. పేరంతో చర్చలు ఫలవంతం కావడంతో టీడీపీకి శృంగ భంగమైంది. ఎందుకంటే పేరంను టీడీపీ వైపు తిప్పుకునేందుకు జేసీ కుటుంబం తీవ్ర ప్రయత్నం చేసింది. విశ్వసనీయ సమాచారం మేరకు పేరంతో జేసీ కుటుంబం మాట్లాడారని తెలుస్తోంది. గతంలో నారా లోకేష్ సైతం ఫోన్‌లో మాట్లాడారని సమాచారం. పలుమార్లు జేసీ కుటుంబంపై పోటీ చేసి రాష్ట్ర స్థాయిలో తిరుగులేని నాయకుడిగా పేరుపొంది, తిరిగి వారి వద్దకు వెళ్లడానికి పేరం మనస్సు అంగీకరించలేదని సమాచారం. ఇలాంటి సమయంలో ఆయనతో ఎమ్మెల్యే పెద్దారెడ్డి జరిపిన చర్చలు ఫలవంతం కావడంతో టీడీపీని కోలుకోలేని దెబ్బతీయడమేకాక వైఎస్సార్‌సీపీకి ఓటింగ్ శాతం పెరిగింది.

బలమైన ఓటింగ్ శాతం ఉన్న పేరం

తాడిపత్రి నియోజక వర్గంలో పేరం నాగిరెడ్డికి బలమైన ఓటింగ్ శాతం వుంది. తాడిపత్రి పట్టణంతో పాటు యాడికి మండలాల్లో వ్యక్తిగత ఓటింగ్ వుంది. 1987లో పేరం నాగిరెడ్డి రాజకీయాల్లోకి వచ్చారు. 1989లో టీడీపీ అభ్యర్థిగా జేసీ దివాకర్‌రెడ్డితో పోటీ పడి ఆ ఎన్నికల్లో 1200పై చిలుకు ఓట్లతో ఓడిపోయారు. అనంతరం 1994, 1999, 2009 ఎన్నికల్లో బలమైన పోటీ ఇచ్చారు. 2014 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వీఆర్ రామిరెడ్డి గెలుపు కోసం ప్రయత్నించారు. అనంతరం చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల వల్ల తటస్థంగా వుంటూ వ్యవసాయ, సుద్ద గనుల పనుల్లో బిజీగా ఉంటున్నారు. ప్రస్తుతం ఆయన ఎమ్మెల్యేకు మద్దతు తెలపడంతో వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. కాగా పట్టణంలోని గురులాడ్జ్ వీధిలో మంగళవారం నిర్వహించిన ప్రచారంలో వైఎస్సార్‌సీపీ తరఫున ఎమ్మెల్యే పెద్దారెడ్డితోపాటు పేరం నాగిరెడ్డి తనయుడు గోకుల్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు. పార్టీ కండువా కప్పుకొని ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పేరం ప్రతాప్‌రెడ్డి రాష్ట్ర కార్యదర్శి పేరం స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి మళ్లీ పట్టం కట్టండి



వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి

తాడిపత్రి అర్బన్: సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన పట్టణంలోని 20వ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఆయన ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్ అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఫ్యాను గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా పెద్దారెడ్డిని గెలిపించాలని కోరారు.